A1TV NEWS


# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 66 మంగళవారం - సెప్టెంబర్ 05 2023 పేజీలు 4. వేల :4 /

## ఇంకెంతో కాలం నీ ఆటలు సాగవ్ బాబూ!

### -: విజయసాయిరెడ్డి



కాలం చంద్రబాబు ఆటలు సాగవని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆటలు ఇంకెంతో కాలం సాగవని వైసీపీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఐటీ శాఖ నోటీసుల నేపథ్యంలో టీడీపీ అధినేతపై వైసీపీ ఎంపీ విమర్శలు గుప్పించారు. అడ్డంగా దొరికినా అడ్డగోలుగా బుకాయించే వ్యక్తి చంద్రబాబు అని, ఆయన చరిత్రే అంత అని సామాజిక అనుసంధాన వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేశారు. రూ.118 కోట్ల కమీషన్ పై ఇక్కడున్న ఐటీ ఆఫీస్ నోటీసు ఇవ్వకుండా సెంట్రల్ ఆయకార్ భవన్ ఎందుకు ఇచ్చిందని ప్రశ్నించడం విడ్డూరమన్నారు. ఓటుకు నోటు కేసులోనూ అలాగే చేశారని ధ్వజమెత్తారు. 2001లోనే తెహల్కా సంస్థ చంద్రబాబు అవినీతి బాగోతాన్ని బయటపెట్టిందన్నారు. కానీ ఇంకెంతో

## ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై స్పందించిన మమతా బెనర్జీ



తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. ఏ వర్గాన్ని కించపరిచే వ్యాఖ్యలను అంగీకరించలేమని తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.... ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల విషయానికి వస్తే అతను ఓ జూనియర్ అని, అతను ఎందుకు అలా మాట్లాడాడో తెలియదన్నారు. కానీ మనం ప్రతి మతానికి సమాన గౌరవం ఇవ్వాలన్నారు. తమిళనాడు, దక్షిణ భారతదేశ ప్రజలను తాను గౌరవిస్తానని, కానీ ఏ మతమైనా మనోభావాలు దెబ్బతీయడం సరికాదన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని వ్యాఖ్యానించారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమన్నారు. సనాతన ధర్మాన్ని తాను గౌరవిస్తానని, వేదాల నుండి ఎంతో నేర్చుకుంటామన్నారు. బెంగాల్‌లో చాలామంది పురోహితులు ఉన్నారని, వారికి పింఛన్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వేలాది దేవాలయాలు ఉన్నాయన్నారు. దేవాలయం, చర్చి, మసీదు అన్ని చోట్లకూ తాము వెళ్తామన్నారు

## ఎన్నికల కమిటీని ప్రకటించిన కాంగ్రెస్..

### -ఉత్తమ్ కుమార్ రెడ్డికి చోటు



వచ్చే ఏడాది లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 16 మందితో పార్టీ ఎన్నికల కమిటీని ప్రకటించింది. పదహారు మంది సభ్యులు గల ఈ కమిటీలో తెలుగు రాష్ట్రాల నుండి టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ కమిటీని ఏర్పాటు చేశారని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం తెలిపారు. ఖర్గేతో పాటు పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అంబికా సోనీ, అధిర్ రంజన్ చౌదరి తదితరులకు చోటు దక్కింది. కమిటీ సభ్యులు వీరే.... మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అంబికా సోనీ, అధిర్ రంజన్ చౌదరి, సల్మాన్ ఖుర్షీద్, మధుసూదన్ మిస్త్రీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీఎస్ సింగ్ ఢియో, కేజే జార్జ్, ప్రీతమ్ సింగ్, మొహమ్మద్ జవెద్, అమీ యజ్నిక్, పీఎల్ పునియా, ఓంకార్ మార్కమ్, కేసీ వేణుగోపాల్

## చంద్రయాన్ సులభమే కానీ 'రాహుల్ యాన్' సాధ్యం కాదు

### కాంగ్రెస్ పై రాజ్ నాథ్ సింగ్ వ్యంగ్యం

- రాజస్థాన్ లోని జైసల్మేర్ లో బీజేపీ పరివర్తన్ యాత్ర
- హాజరైన కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్
- రాహుల్ యాన్ లాంచ్ కాదు, ల్యాండ్ కాదు అంటూ ఎద్దేవా
- సనాతన ధర్మంపై కాంగ్రెస్ అగ్రనేతల వైఖరి వెల్లడించాలని డిమాండ్



రాజస్థాన్ లోని జైసల్మేర్ లో బీజేపీ నిర్వహించిన పరివర్తన్ యాత్రలో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. చంద్రయాన్ విజయవంతం చేశాం కానీ, రాహుల్ యాన్ సాధ్యం కాని పని అని వ్యంగ్యం ప్రదర్శించారు. రాహుల్ ను ప్రధాని చేయాలన్న కాంగ్రెస్ ప్రయత్నాలను ఆయన ఎద్దేవా చేశారు. రాహుల్ యాన్ లాంచ్ కావడం కుదరదు, ల్యాండవడం అంతకన్నా కుదరదు అని వ్యాఖ్యానించారు. ఇక, సనాతన ధర్మంపై తమిళనాడు సీఎం స్టాలిన్ కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపైనా రాజ్ నాథ్ స్పందించారు. డీఎంకే సనాతన ధర్మాన్ని విమర్శిస్తే, కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తమ అభిప్రాయాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మంపై ఇండియా కూటమి నేతలు విమర్శించారని, వారు క్షమాపణలు చెప్పాల్సిందేనని రాజ్ నాథ్ స్పష్టం చేశారు. లేకపోతే, దేశ ప్రజలు వారిని క్షమించబోరని అన్నారు. హిందూ-ముస్లిం అంశం నుంచి లబ్ది పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నట్టుందని ఆరోపించారు.

## దొంగ, 420 అంటూ చంద్రబాబుపై గుడివాడ ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు

**దేశంలోనే అత్యంత అవినీతిపరుడు చంద్రబాబు అని విమర్శ**

**అవినీతి చేయకుంటే సింగపూర్‌లో హొటల్స్ ఎలా వచ్చాయని ప్రశ్న**


**వచ్చే ఎన్నికల్లో 5వేల కోట్లు ఖర్చు చేస్తానని ఎలా చెప్పారని నిలదీత**



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత దేశంలోనే అత్యంత అవినీతిపరుడు చంద్రబాబు అని దుమ్మెత్తి పోశారు. చట్టాలు, వ్యవస్థలను అడ్డుపెట్టుకొని దోచుకునే వ్యక్తి అని ఆరోపించారు. ఎలాంటి అవినీతి చేయకుంటే సింగపూర్‌లో ఆయనకు హొటల్స్ ఎలా వచ్చాయో చెప్పాలని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో తాను 5వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తానని పార్టీ నేతలకు చెప్పారని, అవినీతి చేయకుంటే అంత డబ్బులు ఎక్కడివన్నారు. చంద్రబాబులా తాము ఖర్చు చేస్తే 2014లోనే వైసీపీ అధికారంలోకి వచ్చి ఉండేదన్నారు. దేశంలో అత్యంత అవినీతిపరుడు, అత్యంత నమ్మకద్రోహి, అత్యంత స్వార్థపరుడు, దొంగ, 420 చంద్రబాబు అని తీవ్ర విమర్శలు చేశారు. ఆయన గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. రూ.118 కోట్లు దోచుకున్న దొంగ అన్నారు. చంద్రబాబు రెండెకరాల నుండి అంతా ఏమైనా న్యాయంగా సంపాదించాడా? అని ప్రస్నించారు. తానేదో నీతిపరుడిని అయినట్లుగా ప్రత్యర్థుల పైన బురదజల్లుతూ జైలుకు పంపించాలనుకునే వ్యక్తి అన్నారు. ఏ ఎండకు ఆ గొడుకు పట్టే వ్యక్తి చంద్రబాబు అన్నారు. బీజేపీని వాడేసుకుంటాడు, కాంగ్రెస్ జెండా పట్టుకుంటాడన్నారు. చంద్రబాబులా వైఎస్ కుటుంబం ఏమైనా రెండెకరాల నుండి వచ్చిందా? అన్నారు. వైఎస్ కుటుంబం మొదటి నుండి సంపన్న కుటుంబమన్నారు. కానీ చంద్రబాబు మాత్రం 420 అన్నారు. 2019లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం మోడీ, బీజేపీ, అమిత్ షా కాళ్లు పట్టుకుంటాడన్నారు.

## అంగళ్లు, పుంగనూరు ఘటనలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఏపీ ప్రభుత్వం

- ఇటీవల చంద్రబాబు పర్యటన సందర్భంగా ఉద్రిక్త ఘటనలు
- టీడీపీ నేతలపై కేసులు - ఒక్క చల్లా బాబుపైనే 7 కేసులు
- టీడీపీ నేతలకు ముందస్తు బెయిల్ ఇచ్చిన హైకోర్టు
- హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంలో సవాల్ చేసిన ఏపీ సర్కారు



ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా అంగళ్లు, చిత్తూరు జిల్లా పుంగనూరులో ఉద్రిక్త ఘటనలు చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ కేసులో టీడీపీ నేతలు దేవినేని ఉమ, నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి, చల్లా బాబు, పులివర్తి నానిలకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఒక్క చల్లా బాబుపైనే 7 కేసులు పెట్టగా, నాలుగు కేసుల్లో బెయిల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో, ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. టీడీపీ నేతలకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది.

## భారత్ లో జీ-20 భేటీకి మా ప్రధాని వస్తారు

### - చైనా ప్రకటన



ఢిల్లీలో ఈ నెల 9, 10వ తేదీల్లో జరిగే జీ-20 సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ హాజరు కావడం లేదని అధికారికంగా తేలిపోయింది. ఈ విషయాన్ని చైనా ధ్రువీకరించింది. సదస్సుకు తమ ప్రధాని లీ కియాంగ్ హాజరవుతారని ప్రకటించింది. భారత్-చైనా మధ్య మూడేళ్లుగా సరిహద్దు విషయమై తీవ్ర విభేదాలు నెలకొన్న నేపథ్యంలో భారత్ కు రాకూడదని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ నిర్ణయించుకోవడం గమనార్హం. జిన్ పింగ్ రాకపోవడం తనకు నిరాశ కలిగించినట్టు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించడం తెలిసిందే. "భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకు స్టేట్ కౌన్సిల్ ప్రధాని లీ కియాంగ్, ఢిల్లీలో సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో జరిగే 18వ జీ-20 సదస్సుకు హాజరుకానున్నారు" అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ ప్రకటన విడుదల చేశారు. నిజానికి తమ అధ్యక్షుడు జీ-20 సదస్సుకు రావడం లేదని చైనా ఈ నెల 2నే సమాచారం ఇచ్చింది. ఇందుకు సంబంధించి లిఖిత పూర్వక సమాచారం ఇవ్వలేదు. తమ అధ్యక్షుడు ఎందుకు రావడం లేదన్న దానిపై చైనా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

# జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించండి.

## -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 04:
జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో నిర్ణీత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించక పోతే మళ్లీ రీఓపెన్ అయ్యే అవకాశముందన్నారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టికి సారించి పరిశీలించాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1) నంద్యాల మండలం చాపిరేవుల గ్రామస్థులకు గవర్నమెంట్ వారు 1972 వ సంవత్సరములో ఎస్సీ,ఎస్టీ, బీసీ, బీసీ - ఈ వారికి మొత్తం 32 సభ్యులకు పాండురంగాపురం గ్రామంలో సర్వే నంబర్ 349/1 లో 8.50, 349/2 లో 3.88 ఏకరాలు గల భూమిని డీ పట్టాగా చేయించి ఇచ్చినారని... మేము అప్పటినుండి ఆ భూమిని సాగు చేసుకొంటున్నామని... అయితే భూమికి సంబంధించిన పత్రాలు, ఆన్లైన్ నందు పేర్లు గాని, పట్టాదారు పాసుపుస్తకాలు గాని లేవు. మా కుటుంబాలు ఈ భూముల పైనే ఆధారపడి జీవిస్తున్నామని మాపై దయవుంచి ఈసీ, ఆర్వోఆర్, ఆన్లైన్ లో మా పేర్ల మీద పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2) నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన బి.శశికళ నంద్యాల ఎమ్మార్వో కార్యాలయంలో జులై నెలలో లీగల్ హైర్ సర్టిఫికేట్ కోసం అప్లై చేస్తే ఇంత వరకు రాలేదని నాపై దయ వుంచి లీగల్ హైర్ సర్టిఫికేట్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

3) పాములపాడు మండలం కొత్త భానకచెర్ల గ్రామ వాస్తవ్యుడు శ్రీనివాసులు తన కుమారుడు అనారోగ్య కారణంగా మరణించాడని, నా భార్యకు కూడా ఆరోగ్యం సరిగా లేదని.... కూలీ పనులు చేసుకుంటున్న నాకు ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారని... పోషణ నిమిత్తం ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించగలరు అని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 142 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

# అధిక ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 04:
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నంద్యాల స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధరలు తగ్గించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని ,భారీ ధర్నా చేపట్టారు అలాగే స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసులు గారికి సమస్యలతో కూడా వినతిపత్రాన్ని అందించారు, ఈ యొక్క కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించి నడిపించారు ,ముందుగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.నాగరాజు గారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల మీద అధిక భారాలు వేసి ఆదాని, అంబానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు దోచుపెడుతుందని వారు అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశం వెలిగిపోతుందని చెబుతున్నాడు కానీ ప్రజలు ఒక్క పూట తిండి కూడా తినలేని పరిస్థితులలో ప్రజలు ఉన్నారని వారు అన్నారు, దేశవ్యాప్తంగా మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చిన్న పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందక దేశంలో నాలుగు లక్షల చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని ఇది మోడీ వల్లనే అని వారు అన్నారు ,మోడీ అధికారంలోకి వచ్చేటప్పుడు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నాడు కానీ ఇంతవరకు ఆ ఉద్యోగాల గురించి మాట్లాడలేదు, రైల్వేలో 4 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని వాటిని భర్తీ చేసే పరిస్థితులలో నరేంద్ర మోడీ లేదని అన్నారు, నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు 500 ఉండే గ్యాస్ సిలిండర్ బండ ఈరోజు 1200 దాటిందని, అదేవిధంగా కూరగాయల ధరలు, పామాయిల్ ధరలు, పప్పు దినుసుల ధరలు విపరీతంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిందని ఈ అధిక ధరల వల్ల సామాన్య మానవుడు తిండి తినలేను పరిస్థితులలో ఉన్నారని ఇంకా భారతదేశం ఎక్కడ వెలిగిపోతుందో నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని వారు అన్నారు, కరెంటు చార్జీలు నెలకు ఒక ఇంటికి 500 వచ్చే కరెంటు బిల్లు ఈరోజు 1200 అయిందని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు కరెంటు యూనిట్ 2 రూపాయలకు దొరికేది ఈరోజు యూనిట్ ధర 7 రూపాయలు అయిందని వారు అన్నారు, నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రజల బాధలు కష్టాలు ఎక్కువయ్యాయని అందుకే మోడీ హటావో దేశ్ కా బచావో ,ఈ దేశం నుండి నరేంద్ర మోడీని పంపించి ఈ దేశాన్ని కాపాడాలని అలాగే ఇవే కాదు పాల మీద ,పెరుగు మీద, వెన్న మీద, నెయ్యి మీద, మజ్జిగ మీద, చేపల మీద ,ఎల్ఈడి బల్బుల మీద ఐదు శాతం నుంచి 30% వరకు పన్నులు వేశాడు, మనిషి చనిపోతే పూడ్చి పెట్టే స్మశానం మీద కూడా పన్ను వేశారు, ఇలాంటి నాయకులను ఈ దేశం నుంచి పారదోళితే తప్ప ఈ దేశం బాగుపడదని వారు మాట్లాడారు, రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తున్నాడు ,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజల మీద భారాలు వేస్తున్నాడు ధరలను నియంత్రించే చట్టాన్ని తుంగలో తొక్కి ధరలు అదుపు చేయడంలో జగన్మోహన్ రెడ్డి ఫెయిల్యూర్ అయ్యాడు, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పదివేల కోట్ల రూపాయలు ప్రజల మీద విద్యుత్ భారం మోపాడు ,అదేవిధంగా రాష్ట్రంలో రెండు లక్షల 56 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేసి నిరుద్యోగాన్ని కాపాడే పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి లేరు, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇంకా దారుణం ప్రజలను దోచుకు తినడంలో జగన్మోహన్ రెడ్డి దిట్ట అందుకే చెత్త పన్ను, ఇంటి పన్ను, కొళాయి పన్ను, ఆస్తి విలువ ఆధారిత పన్ను, ఇలా పన్నుల రూపంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉంది ,ఇవే కాక ప్రజలను దోచుకునేందుకు ప్రజల పైన ఇంకా అనేక రకాల భారాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పైన మోపుతున్నారు ,తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకొనిపోయి ఈ యొక్క ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని వారు పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కేఎండి గౌస్ ,డి ,లక్ష్మణ్, వెంకట లింగం, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు గారు ,పట్టణ నాయకులు శివ, ఓ లక్ష్మణ్, జైలాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, మహిళా సంఘం నాయకురాలు భాను ,యూత్ నాయకులు సాయి, కృష్ణ ,హరి తదితరులు పాల్గొనడం జరిగింది.



# మహానంది క్షేత్రంలో భక్తుల కోసం తులాభారం ఏర్పాటు.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 04:
ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు మొక్కుబడులు తీర్చుకునేందుకు వీలుగా తులాభారాన్ని ఏర్పాటు చేశారు.సోమవారం ఆళ్ళగడ్డ నియోజకవర్గం చింతకుంట్లకు చెందిన ఇంజేటి.నాగిరెడ్డి,సిరిచందన దంపతులు సుమారు రూ.1,50,000 రూపాయలతో తులాభారాన్ని ప్రత్యేకంగా తయారు చేయించారు. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంప్రోక్షణ పూజలు నిర్వహించి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దాతలను ఈవో అభినందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు



# తొలగించిన ఓట్లకు సంబంధించి పునః పరిశీలన ఈనెల 7వ తేది లోపు పూర్తి చేయండి.

**-వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 04 :
ఓటర్ల జాబితాలో తొలగించిన ఓట్లకు సంబంధించి పునః పరిశీలన ఈనెల 7వ తేది నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను సూచించారు.సోమవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జేసిలతో ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య, నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేర్పులు మార్పులు, కొత్తగా నమోదైన ఓటర్లు తదితర వివరాలన్నింటినీ ఈనెల 25 లోపు పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. పెండింగ్ లో ఉన్న ఇంటింటి సర్వే, జంక్ క్యారెక్టర్స్ ను సవరించి పరిష్కరించే వాటికి సంబంధించి కొన్ని జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపిక్ కార్డు ప్రతి 15 రోజులకు ఒకసారి జనరేట్ చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పనుల్లో ఆలస్యం లేకుండా చూసుకోవాలన్నారు. 2022 జనవరి 6 నుండి 2023 మార్చి 31 వరకు తొలగించిన ఓట్లకు ఓట్లకు సంబంధించి పునః పరిశీలన ఈనెల 7 వ తేది నాటికి పూర్తి చేయాలని అన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్లకు సంబందించిన పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఎఫ్ ఎల్ సి వర్క్‌షాప్ సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడలో ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, అందుకు గాను కలెక్టర్ ఒక సీనియర్ అధికారిని ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌గా నియమించడంతో పాటు సంబంధిత సమావేశానికి కలెక్టర్లు, ఎఫ్ ఎల్ సి సూపర్‌వైజర్‌లు తప్పకుండా హాజరు కావాలన్నారు.

# పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలపై విచారణ జరపాలి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 04:
ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మతులకు నాడు నేడు పథకం కింద మంజూరు అయిన నిధులపై క్షేత్రస్థాయి విచారణ జరపాలని వనం వెంకటాద్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాణ్యం మండలంలో టి చంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1981 సంవత్సరంలో ఏర్పాటు చేశారు ఇప్పటికే ముప్పై సంవత్సరాలు అవుతున్న అక్కడ ఉన్నటువంటి తరగతి గదులు పెచ్చులు పూడి విద్యార్థుల మీద పడటం జరుగుతుంది అందువలన గత ఆరు సంవత్సరాలు నుండి విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు నిరసన దీక్షలు చేస్తూ నంద్యాల జిల్లా ఏర్పాటు తర్వాత ఈ కాలేజీ మరమ్మత్తుల కొరకు నాడు నేడు క్రింద ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు( 1.25 %శ్రీఖఎం% )వేస్తే కానీ అక్కడ ఉన్నటువంటి ప్రిన్సిపాల్ కమిటీ నెంబర్లను బెదిరించి సంతకాలు తీసుకొని ఆయన అధికారంలోనే రూములను మరమ్మతులు చేశాము అని డబ్బులు అయిపోయినాయి అని చెబుతున్నారు, విద్యార్థులకు టాయిలెట్ బెంచీలు డిజిటల్టీటీ.వీ.లు. ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదు తదితర సమగ్రి చేయకుండా విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఆయనకు చీమ కుట్టినట్టు కూడా లేదుఅని, ఈ రోజు స్పందన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానిసమున్ కు వినతిపత్రం ఇచ్చారు. కాబట్టి క్షేత్రస్థాయిలో పాణ్యం ప్రభుత్వ జూనియర్ కాలేజీ పై విచారణ జరిపించాలని కోరుతున్నాము.

# మహానందిలో హైకోర్టు న్యాయమూర్తి సోమయాజులు పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 04:
మహానందిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డి.వీ.ఎస్. సోమయాజులు దంపతులు సోమవారం మహానందీశ్వరుని స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.వీరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు.పూజల అనంతరం ఆలయ ఈవో శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.వారి వెంట నంద్యాల తాలుకా రూరల్ సీఐ రవింద్ర పాల్గొన్నారు.

# చదలవాడ ఉమేశ్ చంద్ర సేవలు చిరస్మరణీయం.



ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 04: ఆంధ్రప్రదేశ్ కి చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి శ్రీ చదలవాడ ఉమేశ్ చంద్ర వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలో పట్టణ పోలీస్ స్టేషన్ నందు సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో డోన్ పట్టణ సిఐ కే. ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి శ్రీ చదలవాడ ఉమేశ్ చంద్ర వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శరత్ కుమార్, రూరల్ ఎస్సై పి. సుధాకర్ రెడ్డి , ఏ ఎస్ ఐ లు గోపాల్ ,శ్రీనివాసులు ,భాస్కర్ ,హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు, పిసి లు కార్తీక్ ,బషీర్ ,సురేంద్ర, హెూంగార్డులు నాగరాజు ,పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ పట్టణ సిఐ కే. ప్రవీణ్ కుమార్,

సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ పట్టణ సిఐ కే. ప్రవీణ్ కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

ప్రతి పోలీసు, అధికారులకు ఆదర్శప్రాయుడు దివంగత ఉమేష్చంద్ర అని డోన్ పట్టణ సిఐ కే. ప్రవీణ్ కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. అలాగే ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించే మంచి క్రమశిక్షణ కలిగిన అధికారిగా ఉమేశ్ చంద్ర పేరు తెచ్చుకున్నారు. దుర్మార్గుల తూటాలకు బలైన ఉమేష్ చంద్ర తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచియున్నారని కొనియాడారు. అలాగే ప్రతి పోలీస్ గుండె లో ఆయన చెరగని ముద్రగా నిలిచారని డోన్ పట్టణ సిఐ కే. ప్రవీణ్ కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.మన దేశం కోసం ప్రాణలు అర్పించిన వీరులను ఎల్లవేళల స్మరించుకోవాలని, మన మందరం మన సంఘ సంస్కర్తల అడుగుజాడలలో నడుద్దామని డోన్ పట్టణ సిఐ కే. ప్రవీణ్ కుమార్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# సిరివెళ్ల ఆసుపత్రిని పరిశీలించిన వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు.



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 04: సోమవారం నాడు సిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్కూల్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్ మరియు జిల్లా ప్రోగ్రామ్స్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. శ్రీమంత్ పరిశీలించారు.డాక్టర్ శ్రీమంత్ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ ఫార్మసీ టీకాల కార్యక్రమాల అమలు ను పరిశీలించారు. తదనంతరం సిరివెళ్ల సచివాలయం -3 పరిధిలో జరుగుతున్నఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలను గురించి తెలుసుకున్నారు. భోజనము విరామ సమయంలో కేజీబీవీ స్కూలు మరియు జిల్లా పరిషత్ హై స్కూలు ఉర్దూ స్కూళ్ళను, జిల్లా స్కూల్ హెల్త్ నోడల్ ఆఫీసర్ కాంతారావు విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహణను పరిశీలించారు.హిమోగ్లోబిన్ స్థాయిని బట్టి ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలుపంపిణీచేయాలని తెలిపారు .వారానికి రెండుసార్లు మైల్డ్ మోడరేట్ హిమోగ్లోబిన్ స్థాయి ఉన్నవాళ్లకు మరియు సివియర్ హిమోగ్లోబిన్ స్థాయి ఉన్న వాళ్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేసి హిమోగ్లోబిన్ స్థాయిని బట్టి ఐరన్ సుక్రోజ్ గానీ బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ గానీచేయించాలనితెలిపారు.ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఖచ్చితంగా వాడాలని తెలిపారు. పిల్లలలో హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి డిమానిస్ట్రేషన్ చేయించారు. మరియు మధ్యాహ్నం భోజనం మెనూ పరిశీలించారు.

తదనంతరము ఆర్.ఓ ప్లాంటు నుండి నీటి నమూనాలను సేకరించి నీటి నాణ్యతను ఎం. ఎల్. హెచ్. పి. ద్వారా పరీక్ష చేసి చూపించారు. నీటి నాణ్యత సాధారణ స్థాయిలో ఉండేటట్లు ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ క్వాలిటీ టెస్ట్ నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కావ్య, సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి , పీహెచ్ఎన్ సరస్వతి , సూపర్వైజర్ అమినాబి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీస్ లు జారీ.

## -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 04:

నంద్యాల జిల్లాలోని గ్రామ/వార్డు సచివాలయాల్లో విధుల పట్ల అలసత్వం వహిస్తూ గతవారం గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీస్ లు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ బయోమెట్రిక్ హాజరును రోజుకు మూడు సార్లు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల లోపు, తర్వాత మధ్యాహ్నం 2:30 నుండి 3.00 గంటల మధ్య స్పందన నిర్వహణ కోసం, సాయంత్రం 5.00 గంటల తర్వాత చివరిగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ధేశించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైరు హాజరు కావడం జరుగుతోందన్నారు. ఈనెల 21 నుండి 26 వరకు వారం రోజులపాటు వెబ్సైట్ నందు ఆన్లైన్లో నమోదైన హాజరును పరిశీలిస్తే వారంలో ఒక్కసారి కూడా వారి బయోమెట్రిక్ హాజరు వేయక గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి సంజాయిషీ కోరుతూ షో కాజ్ నోటీస్ లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఆళ్లగడ్డ, బనగానపల్లి, చాగలమర్రి, డోన్, కోవెలకుంట్ల, పగిడ్యాల, ప్యాపిలి, రుద్రవరం, బండి ఆత్మకూరు, గోస్పాడు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, మిడుతూరు, పాణ్యం, సంజామల, సిరివెళ్ల మండలాల్లోని గ్రామ సచివాలయాల సిబ్బంది అయిన ఎనర్జీ అసిస్టెంట్ లు, వీఆర్వోలు, వార్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రెటరీ, సర్వే అసిస్టెంట్లు, వెటర్నరీ ఫిషరీ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, మహిళా పోలీస్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఎంపీఈవో తదితర 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటన పేర్కొన్నారు.

# రాయలసీమ జోన్ ఎస్సై దేహదారుఢ్య పరీక్షలు వాయిదా.

ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 04: భారీ వర్షం కారణంగా ఈ రోజు జరగవలసిన రాయలసీమ జోన్ ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా...కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ. సెంథిల్ కుమార్ ఐపియస్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జోన్ పరిధిలో(సెప్టెంబర్ 4 వ తేది) కర్నూల్ ఏపీ ఎస్పీ 2 వ బెటాలియన్ లో సోమవార%శీ% జరగాల్సిన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను భారీ వర్షం కారణంగా కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ. సెంథిల్ కుమార్ ఐపియస్ వాయిదా వేశారు. ఈ విషయాన్ని ఒక ప్రకటనలో సోమవార%శీ% తెలిపారు.కర్నూల్ పట్టణంలో భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ. సెంథిల్ కుమార్ ఐపియస్ పేర్కొన్నారు.సెప్టెంబర్ 4 వ తేది సోమవారం జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల్ని 2023 సెప్టెంబరు 21 తేదికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 4వ తేదీ దేహదారుఢ్య పరీక్షలకు రావలసిన ఎస్సై అభ్యర్థులు సెప్టెంబర్ 21 తేదీ న రావాల్సిందిగా కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ సెంథిల్ కుమార్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.






# ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సహకారంతో మూడు బోరింగులు.

ఆంధ్ర ప్రగతి పాములపాడు సెప్టెంబర్ 04:

మండల కేంద్రమైన పాములపాడులో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్ సహకారంతో వైఎస్ఆర్సిపి నాయకులు భూమా.రాములమ్మ, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి ల ఆధ్వర్యంలో మూడు బోర్లు వేయించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో పాములపాడులోని హిందూ స్మశాన వాటికలో ఒకటి, ఎస్సీ,ఎస్టీ ఏరియాలోని వైయస్సార్ కాలనీలో ఒకటి, ఏఎన్ఆర్ కాలనీలో ఒకటి మొత్తం మూడు బోర్లు వేయడం జరిగిందన్నారు. వీటికి బోరింగ్ లు బిగించి గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా పరిష్కారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు అతిథి హెూటల్ అధినేత కే.రమేష్, ఎంపీయుపి ఉర్దూ స్కూల్ చైర్మన్ ఎస్.షేక్షావలి, బీసీ సంఘం నాయకులు గాండ్ల సురేష్,సాయి కృష్ణ, వెంకటేశ్వరరావు, ఎస్ఎండి.రఫీ, పరమేష్, ఇతర సంఘాల నాయకులు నాగిరెడ్డి,ఎం.రాజశేఖర్, మహమ్మదుస్సేన్, సయ్యద్ రసూల్, బేతి.పుల్లయ్య, ఆంజనేయులు, రమణ, బోర్ వెల్ సర్వీస్ ఆపరేటర్లను, తదితరులు పాల్గొన్నారు

# కురిసిన వాన... తడిసిన నేల....

## రైతుల కళ్ళల్లో ఆనందం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 04:.

నంద్యాల జిల్లాలో రైతు సోదరులు వేసుకున్న పంటలకు కరెంటు కోతలతో పంటచేలకు నీరందక రైతులు అల్లాడుతున్న వేళ ఉత్తర తమిళనాడు, దక్షిణ కర్ణాటక వరకు విస్తరించిన ఉపరితల ద్రోణుల ప్రభావంతో విదర్భ నుండి దక్షిణ కర్ణాటక వరకు ఏర్పడిన ఉపరితల ద్రోణుల ప్రభావంతో వరుణ దేవుడు కనికరించి వర్షాలు కురిపించడంతో

తాము వేసుకున్న పంట పొలాలు ఎండిపోతాయనుకున్న పంటలు తిరిగి వరుణ దేవుడు కనికరించి వర్షాలు కురిపించడంతో తమ పంటలకు మళ్ళీ జీవం పోసుకుంటాయని రైతు సోదరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తొమ్మిది గంటల కరెంటును నిరంతరాయంగా సరఫరా చేయకపోవడంతో రైతు సోదరులు వేసుకున్న పంట పొలాలు క్షీణించే దిశకు మారిపోతున్న తరుణంలో ఉపరితల ద్రోణుల రాకతో వర్షాలు కురవడంతో చెరువులు, బావులు, కుంటలు నీటితో నిండిపోవడంతో రైతు సోదరుల కళ్ళలో ఆనందభాష్పాలు వెలుగు చూస్తున్నాయి.

# మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పట్టా ప్రధానం.


ఆంధ్ర ప్రగతి శ్రీశైలం సెప్టెంబర్ 04:



శ్రీశైలం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠంలో "ప్రకాశం జిల్లాలోని చారిత్రక పర్యాటక ప్రదేశాలు- పరిశీలన" అనే అంశం మీద ఎంఫిల్ పరిశోధన చేసినందుకుగాను తమ్మడపల్లికి చెందిన పుప్పాల పెద్దన్న,జయమ్మ కుమారుడు పుప్పాల ఏసురాజుకు 'మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పట్టాను విశ్వవిద్యాలయం ప్రధానం చేసింది. ఈ మేరకు డిగ్రీ పట్టాను చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణం ఇన్చార్జి పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు అందజేశారు. ఈ పరిశోధనలోప్రకాశం జిల్లాలో ప్రాచుర్యం పొందిన చీమకుర్తి గ్రానైట్,ఒంగోలు లోని పాకాల బీచ్, ఒంగోలులో దసరా నవరాత్రులలో జరిగే కళరాల ఉత్సవం,మార్కాపురం చెన్నకేశవ స్వామి దేవాలయం, త్రిపురాంతకం బాలత్రిపుర సుందరి దేవాలయం,భైరవ కోన,వెంకటాద్రిపాలెం శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయం,కంభం చెరువు, నల్లమల అడవులలో కొలువైన వున్న పాలంక క్షేత్రం,చందవరం బౌద్ధరామాలు,ఒంగోలు జాతి గిత్తలు, మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతని ఎంతో చక్కగా విశ్లేషించారు. ఈ పరిశోధన విశ్రాంత పర్యవేక్షకులుగా ఆచార్య చెన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా బాల గుర్రప్ప.

ఆంధ్రప్రదేశ్ రుద్రవరం సెప్టెంబర్ 04:



రుద్రవరం మండలంలోని ఎల్లా వత్తుల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రుద్రవరం గ్రామానికి చెందిన బాల గుర్రప్ప ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఎల్లా వత్తులలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థుల లను ఆదర్శంగా తీర్చిదిద్దడం, వారిని విద్యలో ముందుకు తీసుకువెళ్లడం, పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. విద్యాభివృద్ధికి కృషి చేసిన బాల గుర్రప్ప సేవలు గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. మంగళవారం నంద్యాలలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రశంస పత్రంతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన బాల గుర్రప్పను పలువురు నాయకులు గ్రామస్తులు, అధికారులు, అభినందించారు.

# స్పందన ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

## -జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 04:

నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 85 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు .

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఫిర్యాదులలో కొన్ని ...

1) ఉమ్మడి కుటుంబం కు సంబంధించి 1.35 ఎకరాల భూమి ఉంది. నేను కూలి పనుల నిమిత్తం బెంగళూరుకు వలస వెళ్లి తిరిగి వచ్చేసరికి నా రెండవ కుమారుడు పూల.లక్ష్మన్న మాకు తెలియకుండా మొత్తం భూమిని అమ్మి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో అని మమ్మల్ని చంపుతానని నా కుమారుడు పూల. లక్ష్మన్న బెదిరిస్తున్నాడని మరియు అన్యాయంగా కొనిన నల్లగట్ల భాస్కర్ రెడ్డి పైన, అమ్మిన పూల లక్ష్మన్న పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండని బత్తులూరు గ్రామానికి చెందిన పూల.సుబ్బమ్మ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2) కాంట్రాక్ట్ పద్ధతిలో రెవెన్యూ విభాగంలో, వెటర్నరీ విభాగంలో, హెల్త్ విభాగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి దాదాపు 5 మంది నుండి పది లక్షల రూపాయలు తీసుకుని కర్నూలుకు చెందిన మూర్తి మోసం చేసి నాడని మాకు న్యాయం చేయండి అని అహోబిలం కు చెందిన ఎం.సునీత జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3) డోన్ టౌన్ కు చెందిన పవన్,కమలేష్,చంపత్ లాల్ అనువ్యక్తులకు 05 లక్షలు అప్పుగా ఇచ్చాను.కొద్ది రోజులు వడ్డీ బాగానే ఇచ్చారు.తర్వాత డబ్బులు అడుగగా అక్కడినుండి పారిపొయ్యరు.తర్వాత వారు వచ్చీ మీ అప్పుకు బదులుగా మీ షాపులో పనిచేసి అప్పు కడతామనగా మేము నమ్మి షాపులోని స్టాక్ అప్పజెప్పగా వారు దానితో పారిపోయ్యారని నాకు న్యాయం చేయండి అని డోన్ పట్టణానికి చెందిన నాజీమ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

గమనిక: నంద్యాల జిల్లా ప్రజలకు తెలియజేయడం ఏమనగా పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి ,మరియు సెంట్రల్ కంప్లైంట్ సెల్ (%జజజ%) గురించిన సమాచారం తెలుసుకొనుటకు శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ ని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నంబర్ కు ఫోన్ చేసి గాని లేదా మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయవచ్చును.దూర ప్రాంతాలనుండి వచ్చువారు వ్యయప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయానికి రాకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవాలని మీ యొక్క సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రమును వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలని వాటిపై ప్రత్యక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల డి ఏస్ పి మహేశ్వర్ రెడ్డి స్పెషల్ బ్రాంచి డి.ఎస్.పి జె.వి సంతోష్ గారు, ఎస్సై హరినాద్ రెడ్డి పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో ఎలుగుబంటి కోసం అన్వేషణ.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 04:

మహానంది క్షేత్రంలో ఎలుగుబంటి కోసం అన్వేషణ అటవీ శాఖ అన్వేషణ ప్రారంభించింది. గత వారం రోజుల నుంచి మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాలు మరియు క్షేత్ర సమీపంలో సంచారం చేస్తుండడం తో భక్తులు స్థానికులు మరియు భయాందోళనలకు గురవుతున్నారు. క్షేత్ర పరిధిలోని దేవస్థాన కాలనీ మరియు చుట్టుపక్కల ప్రాంతంలో ఎలుగుబంటి సంచారానికి సంబంధించి అప్రవతమైన అటవీశాఖ అధికారులు మరియు సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఎలుగుబంటి సంచారం సంబంధించి దాని ఉనికి సంబంధించి ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తుంది. మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు స్థానికల నుండి సమాచారాన్ని సేకరించి గుర్తించినట్లు తెలుస్తుంది దాన్ని బదించడానికి లేదా అటవీ ప్రాంతంలోనికి తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన విజయానికేతన్ విద్యా సంస్థల యాజమాన్యం.




ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 04:

పాణ్యం మండలంలోని విద్యానికేతన్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎస్ ఎఫ్ ఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ తెలిపారు.సోమవారం పాణ్యం మండలం ఎస్ఎఫ్ఐ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ పాణ్యం మండల కేంద్రంలో పాఠశాల నిర్వహిస్తున్న విద్యానికేతన్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు జలగల్లా పీలుస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, పాఠశాల దుస్తులు అమ్ముతున్నారని తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా హాస్టల్ నలుపుతున్నారని విద్యార్థులకు ఏమైనా జరిగితే వాటికి జవాబుదారుడు ఎవరు అని ప్రశ్నించారు. గతంలో కూడా విద్యార్థులకు ప్రమాదాలు జరిగి మృతి చెందారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎలాంటి ఫైర్ సర్టిఫికెట్, మున్సిపల్ సానిటరీ సర్టిఫికెట్, పోలీస్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, అదేవిధంగా పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా ఇష్టారాజ్యంగా విద్యాసంస్థల యాజమాన్యం పాఠశాలలను నడుపుతుందని ఇవన్నీ చూస్తూ నిమ్మకు నేరెత్తినట్లు విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని వెంటనే పాఠశాల పైన చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,రాజు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ బద్ది పోచమ్మ - మారెమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతష్ఠా మహెూత్సవం లో పాల్గొన్న -: కాట శ్రీనివాస్ గౌడ్

బొల్లారం)

అమీన్ పూర్ మున్సిపాలిటీ అమీన్ పూర్ గ్రామంలో బద్ది పోచమ్మ - మారెమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతష్ఠా మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ని గ్రామస్తులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రమేష్, మాజీ వార్డ్ మెంబెర్ రవీందర్, ఆశగారి లక్ష్మణ్, ఎన్ నరసింహ, కుమార్, ఆశయ్య, సత్తయ్య, శ్రీరాములు, శ్రీను, కేశవులు, మహేష్, సురేష్, శివ, రాము, మల్లేష్, లక్ష్మణ్, రాజు, వీరయ్య, సి నరసింహ, యాదగిరి, వెంకటేష్, ఏ నరసింహ, నరేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో వైభవంగా అయ్యప్ప స్వామికి పూజలు

### - అభిషేకాలు పల్లకి సేవలు

చేర్యాల)

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం 6వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో వేదపండితులతో పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయాన్నే స్వామివారికి పంచామృతాభిషేకం, కళష పూజతో పాటు మహా రుద్రాభిషేకం చేపట్టి హెూమం నిర్వహించి.. ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయంలో ఉన్న శివునికి, సత్యనారాయణ స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు లక్ష పుష్పార్చనతో పాటు బిల్వార్చనతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అయ్యప్ప స్వామి కి ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన వాహనంపై గ్రామోత్సవం అంగరంగ వైభవంగా భక్తులు తన్మయత్వంతో రంగులు చల్లుకుంటూ నాట్యం చేస్తూ ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ నిర్వహించారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలతో పాటు బిక్షను ఏర్పాటు చేయగ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులను భక్తులు ఘనంగా సన్మానించారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భజన మండలి,భక్తులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,



పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 04, నిజాంపేట్ మండలంలోని దామరచెరువు గ్రామానికి చెందిన బాలయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని హైటెక్ సిటీలోని మెడికవర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి బాలయ్యను పరామర్శించారు. అనంతరం అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన గాయపడి కోలుకున్న వ్యక్తిని పరమర్శించిన, జడ్పిటిసి నరసింహారెడ్డి,



పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 04, నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన పోలీస్ సంగారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగినందున ఆసుపత్రిలో చికిత్స పొంది హైదరాబాదులోని తన ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి సోమవారం హైదరాబాదులోని గండి మైసమ్మ బాలాజీ అపార్ట్మెంట్లో సంగారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యాన్ని అందించారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ కి సన్మానం




రేగోడ్) మండల కేంద్రంనికి కొత్తగా వచ్చిన ఎస్ ఐ ఎం. రాజయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో రేగోడ్ గ్రామ సర్పంచ్ బి నర్సింలు, ఎంపీటీసీ, నర్సింలు, కల్లేటి రాధా కిషన్ గుప్తా పిఏసిఎస్ మాజీ చైర్మన్,ఎండీ. సర్దార్ న్యాయవాది, రేగోడు గ్రామ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు 12 యూనిట్ల గొర్రెల పంపిణీ:

రాయికోడ్):

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని రాయికోడ్ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు రాయికోడ్ మండల కేంద్రంలో ఉన్నటువంటి గొల్ల కురుమలకు అందరికీ 12 యూనిట్లకు గాను 12 యూనిట్లు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మండల ఎంపిపి అధ్యక్షురాలు మమత అశోక్,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, గొల్ల కురుమలకు గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమలు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర రావు గారు గొల్ల కురుమల అభివృద్ధి గురించి ప్రత్యేకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి మా గ్రామంలో 12 యూనిట్లు గొర్రెల పంపిణీ కార్యక్రమం పూర్తిగా చేసినందుకుగాను స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సీఎం కేసీఆర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్,ఆత్మకమిటి చెర్మన్ విట్టల్,వరం వైస్ చేర్మెన్ తుకారాం,గ్రామ అధ్యక్షులు మల్లేశం

గ్రామ యూత్ అధ్యక్షులు శివశంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎంపీపి గిరిధర్ రెడ్డి

జహీరాబాద్) జహీరాబాద్ మండలం, హుగ్గేల్లీ గ్రామంలో ఎరుకలి.శంకర్ అనారోగ్యంతో మరణించారు, మరణవార్త తెలుసుకున్న జహీరాబాద్ యం.పి.పి యన్.గిరిధర్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం. బాబు, యువజన కాంగ్రెస్ నాయకులు కె.జగదీశ్వర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి.రాజు, రాజశేఖర్, సిద్దారెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు బల్ రాజ్, కుమ్మరి వెంకట్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.